క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్‌కు జంటపట్టణమైన శివునిపల్లిలో గాంధీ సెంటర్ వద్ద స్నేహ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ అధ్యక్షుడు మాదారపు ధనుంజయ్, కార్యదర్శి నాగబండి వెంకట్రాంనర్సయ్య మాట్లాడారు. 25 ఏళ్లుగా ప్రతీ వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామన్నారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చేందుకు తమవంతుగా కార్యక్రమాన్ని చేపడుతున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కోశాధికారి పి.రాంమోహన్, యంజాల ప్రభాకర్, మహంకాళి బుచ్చిబాబు, ఎం.కిషోర్‌కుమార్, అంచూరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

బచ్చన్నపేట: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పనులను కొలతల ప్రకారం చేయాలని అప్పుడే సరైన కూలి గిట్టుబాటు అవుతుందని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కట్కూర్ గ్రామంలో పర్యటించి ఈజీఎస్ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. పని ప్రదేశంలో వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. ఏపీఓ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ ఆచార్య, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

మండపం నిర్మాణానికి దాతలు ముందుకు రావాలి

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి కల్యాణ మండపం నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని ఆలయ ఈఓ లక్ష్మీప్రసన్న కోరారు. ఆలయ ప్రాంగణంలో ప్రధాన అర్చకుడు రవీందర్‌శర్మ, అర్చకులు రంగాచార్యులు, కృష్ణమాచార్యులతో కలిసి గురువారం మాట్లాడారు. బ్రహ్మోత్సవాలతో పాటు వారి కల్యాణానికి ఉపయోగపడే విధంగా రాతితో తయారు చేసిన కల్యాణ మండపం నిర్మాణం కోసం దాతల నుంచి విరాళాలు సేకరించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రూ.లక్ష నుంచి ఆపై చెల్లించే దాతల పేర్లను శిలాఫలకంపై రాయిస్తామని, దాతలు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

వాస్విక్ ఫౌండేషన్ సేవలను విస్తరిస్తాం..

బచ్చన్నపేట: వాస్విక్ ఫౌండేషన్ సేవలను మరింత విస్తరింప జేస్తామని ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం పట్టణంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని కలిసిన అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డి, సభ్యులు పలువురు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న గెలుపునకు కృషి చేయాలి

బచ్చన్నపేట: వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్న గెలుపునకు పట్టభద్రులు సహకరించాలని ఆ టీం సీనియర్ నాయకుడు తుప్పతి శ్రీనివాస్ కోరారు. గురువారం మల్లన్నను ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన అనంతరం మాట్లాడారు. నాయకులు మచ్చ సందీప్, గుండె శ్రీశైలం, ఓరుగంటి ప్రసాద్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, రాజు ఉన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడి మృతి


చంద్రమౌళి (ఫైల్)

దేవరుప్పుల: మండలంలోని కోలుకొండకు చెందిన బీఆర్‌ఎస్ మండల నాయకుడు బీసు చంద్రమౌళి గురువారం మృతి చెందారు. కాగా, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీగల దయాకర్, చింత రవి కలిసి ఆయన మృతదేహంపై పూలమాల వేసి ఘన నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు గనుపాక ఎల్లేష్, మాజీ సర్పంచ్ కూర్నాల రవి, బోనగిరి యాకస్వామి, పీఏసీఎస్ మాజీ వైస్ చైర్మన్ పాము మోహన్, ఎండీ ఖాసీం, మాచర్ల బాబు, బొట్టు ఇంద్రస్వామి, ప్రభాకర్‌జీ, సతీష్, రాజు, చీకట్ల ఎల్లయ్య, స్వామి, పరశురాములు, నరేష్ ఉన్నారు.

ఇంటింటా యూత్ కాంగ్రెస్ ప్రచారం



జనగామ రూరల్: కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం మండలంలోని శామీర్‌పేట గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బనుక శివరాజ్ గ్రామంలోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రజాసంక్షేమం కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణారెడ్డి, రాములు, వీరమల్లు పాల్గొన్నారు.

హోం ఓటింగ్‌ను బాధ్యతగా చేపట్టాలి


ఆర్డీఓకు సూచనలిస్తున్న అడిషనల్ కలెక్టర్లు

స్టేషన్‌ఘన్‌పూర్: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహించనున్న వృద్ధులు, దివ్యాంగుల హోం ఓటింగ్‌ను ఎన్నికల అధికారులు, సిబ్బంది బాధ్యతగా చేపట్టాలని స్థానిక సంస్థల హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రాధికగుప్తా, జనగామ అడిషనల్ కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఎన్నికల హోం ఓటింగ్, ఫెలిసిటేషన్ సెంటర్‌ను వారు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీఓకు, తహసీల్దార్లకు పలు సూచనలు చేశారు. 40 శాతం అంగవైకల్యం ఉన్న దివ్యాంగులు, 85 సంవత్సరాల వయస్సు ఉన్న వృద్ధులకు ఇంటి వద్ద నుంచే ఓటువేసే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందని, హోం ఓటింగ్‌ను బాధ్యతగా చేపట్టాలన్నారు. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు హోం ఓటింగ్ ఉంటుందని, నియోజకవర్గంలో 444 మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారని, వారందరు ఓటుహక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ డీఎస్ వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, ఆంజనేయులు, సదానందం, డీటీలు విజయ్‌కుమార్, రాజేష్‌కుమార్, ఆర్ఐలు అర్జున్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత విమర్శలు సరికాదు


మాట్లాడుతున్న బెలిదె వెంకన్న

స్టేషన్‌ఘన్‌పూర్: మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య రాజకీయ ప్రచారాల్లో పార్టీ ఎజెండాలు, చేసిన, చేయాల్సిన పనులు చెప్పుకోవాలని, వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్నగుప్తా అన్నారు. డివిజన్ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజయ్య కల్లు తాగిన కోతిలా కడియం శ్రీహరిపై అవాకులు చవాకులు పేలుతున్నాడని, సభ్యత, సంస్కారంతో నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ఆయన హితవు పలికారు.స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ఆదేశాల మేరకు గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీ తరపున విస్తృత ప్రచారం చేశామని, ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు ఖాయమన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్‌రెడ్డి, నాయకులు ఇనుగాల వెంకటేశ్వర్‌రెడ్డి, కొలిపాక సతీష్, కుందూరి శ్రీనివాస్‌రెడ్డి, అంబటి కిషన్‌రాజ్, గట్టు రమేష్, జీడి రమేష్, జీడి ప్రసాద్, గుర్రం ఫాతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

'మాదిగలను అణచివేయడమే కడియం ఎజెండా'



స్టేషన్‌ఘన్‌పూర్: రాజకీయాల్లో కడియం శ్రీహరి దుర్మార్గుడని, మొదటి నుంచి మాదిగలను రాజకీయంగా అణచివేస్తూ పదవులను అనుభవిస్తున్నాడని వరంగల్ పార్లమెంట్ స్వతంత్ర్య అభ్యర్థి గాదెపాక అనీల్‌కుమార్ అన్నారు. డివిజన్ కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగలను రాజకీయంగా అణచివేయాలనే ఎజెండాతో కడియం శ్రీహరి పనిచేస్తున్నాడని, తొలినాటి నుంచే రాజకీయ గురువులకు వెన్నుపోటు పొడుస్తూ స్వార్థ రాజకీయాల కోసం నమ్మిన వారిని అణచివేస్తూ రిజర్వేషన్‌ను అడ్డుపెట్టుకుని 40 సంవత్సరాలుగా వివిధ పదవులను అనుభవిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కడియం కావ్యను చిత్తుగా ఓడించాలని ఆయన కోరారు.

ఎన్నిక


కందుల అనిల్

రఘునాథపల్లి: లయన్స్ క్లబ్ ఆఫ్ రఘునాథపల్లి అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కందుల అనిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 320 ఎఫ్ జిల్లా గవర్నర్ కె.వెంకట్‌రెడ్డి సూచనల మేరకు గురువారం మండల కేంద్రంలో క్లబ్ అధ్యక్షుడు పండి శంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మర్కాల యాదిరెడ్డి సమక్షంలో ఎన్నిక జరిగింది. నూతన క్లబ్ అధ్యక్షుడిగా అనిల్‌తో పాటు కార్యదర్శిగా కరిమిగొండ ప్రదీప్‌కుమార్, కోశాధికారి కోళ్ల రాజు, ఉపాధ్యక్షులుగా తాటి రవికుమార్, మినుముల శ్రీనివాస్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. క్లబ్ ప్రతినిధులు శామిశెట్టి శంకరయ్య, లక్ష్మణ్, రవికుమార్, రహీం, కదారి శ్రీనివాస్, మునిరాజ్, కరుణాకర్, త్రిసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే సుస్థిర పాలన


చిల్పూరు: మాట్లాడుతున్న ఉపేందర్


జఫర్‌గఢ్: ప్రచారం చేస్తున్న వెంకటేశ్

చిల్పూరు: బీజేపీతోనే సుస్థిర పాలన అందుతుందని, ప్రతీ ఒక్కరూ వరంగల్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు కోరారు. మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలో గురువారం తాళ్లపల్లి లింగమూర్తి అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ప్రతీ కార్యకర్త గడపగడపకు తిరిగి పీఎం మోదీ తెలంగాణ ప్రజలకోసం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓటు వేసేలా అవగాహన కల్పించాలని అన్నారు. టి. లింగమూర్తి, దోమ రవీందర్‌రెడ్డి, ఉప్పలయ్య, మాచర్ల రమేష్, శాగ పవన్, ఊరడి స్వామి, సురేష్, సాయి, చందర్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం

జఫర్‌గఢ్: రేగడితండా గ్రామ శివారు టీబీతండా, జఫర్‌గఢ్ గ్రామాల్లో బీజేపీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాదాసు వెంకటేష్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను పువ్వుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. జయశంకర్, రమేష్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

శివునిపల్లిలో..

స్టేషన్‌ఘన్‌పూర్: బీజేపీ శివునిపల్లి శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ బూర్ల విష్ణు ఆధ్వర్యంలో మండలంలోని శివునిపల్లిలో గురువారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ముమ్మర ప్రచారం చేపట్టారు. ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఇంటింటా ప్రచారం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అరూరి రమేశ్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొలనుపాక శరత్‌కుమార్, రడపాక ప్రదీప్, కుమ్మం సతీష్, రాహుల్, నవదీప్, చింటూ, ఉమేష్‌చంద్ర, కుశల్ పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తను కాపాడుకుంటా..


కాంగ్రెస్‌లో చేరిన వారితో శ్రీహరి, కావ్య

జఫర్‌గఢ్: నన్ను నమ్మి వచ్చే ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుజ్జరి ఆధ్వర్యంలో హనుమకొండలో శ్రీహరి, కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కడియం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కావ్యను గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీపీ రడపాక సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ తీగల కర్ణాకర్‌రావు, వైస్ ఎంపీపీ కొడారి కనకయ్య తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చిల్పూరు: మండలంలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు గురువారం హనుమకొండలో కాంగ్రెస్ నాయకుడు కంకటి నరేందర్, కండ్లకోలు బాలరాజు, తుత్తురు రాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కంకటి రాజయ్య, గొడుగు రవీందర్, మట్ట యాదగిరి, కండ్లకోలు శ్రీనివాస్, బుచ్చిరాజు, కొయ్యడ సారయ్య, కొండ కనుకయ్య, జంగిడి ప్రభాకర్, రాజులు ఉన్నారు.

కేంద్ర నిధులతోనే రాష్ట్ర అభివృద్ధి


ప్రచారం చేస్తున్న శ్రీనివాస్

బచ్చన్నపేట: కేంద్రం ఇస్తున్న నిధులతోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని బీజేపీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు గంగిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని కట్కూర్‌లో పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేసి గెలిపించాలని గురువారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడారు. ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు రామయ్య, మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, ఐలయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

'క్యామ' గెలుపునకు కృషి చేయాలి


ఇంటింటి ప్రచారం చేస్తున్న సిద్దిలింగం

జనగామ రూరల్: బీఆర్‌ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్దె సిద్దిలింగం అన్నారు. మండలంలోని సిద్దెంకి గ్రామంలో గురువారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్యామ మల్లేశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బక్క నాగరాజు, బండ రవి, బీరయ్య, మల్లయ్య, కరుణాకర్, సిద్దులు, బాల్‌నర్సయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని ఇంటికి పంపించాలి

- కాంగ్రెస్ లీగల్ సెల్ ఉమ్మడి రాష్ట్రాల కోఆర్డినేటర్ దామోదర్‌రెడ్డి


మాట్లాడుతున్న దామోదర్‌రెడ్డి

జనగామ: రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే బీజేపీని ఇంటికి పంపించాలి.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని లీగల్ సెల్ ఉమ్మడి రాష్ట్రాల కోఆర్డినేటర్ దామోదర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని గాయత్రి గార్డెన్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రాజెక్టుల నిర్మాణం, ఫ్యాక్టరీలు, పెండింగ్ ఇరిగేషన్ పనులకు ఒక్కపైసా విడుదల చేయకుండా కేంద్రంలోని బీజేపీ సర్కారు నిరంకుశత్వంగా వ్యవహరించిందన్నారు. కరోనా సమయంలో వేలాది మంది కాలినడకన వందల కిలోమీటర్లు నడుచుకుంటూ స్వస్థలాలకు చేరితే వారికి ఎలాంటి సాయం అందించని ఆ పార్టీకి ఓటు అడిగే హక్కులేదన్నారు. నోట్ల రద్దు, వ్యవసాయ నల్ల చట్టాల పేరిట సామాన్య ప్రజల నుంచి రైతుల వరకు నానకష్టాలు పాలుచేసిందని, ఏటా కోటి ఉద్యోగాల పేరిట ప్రజలను వంచించి నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని ధ్వజమెత్తారు. మూడోసారి అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామని బాహాటంగానే చెప్పడం దేనికి సందేశమని ప్రశ్నించారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అమిత్ షా, నరేంద్ర మోదీ చేసిన అవినీతి మొత్తం బయటకు వస్తుందని చెప్పారు. భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావుల చెన్నారెడ్డి, వైస్ చైర్మన్ శశికాంత్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీకాంత్, కూరెళ్ల శ్రీనివాస్‌రెడ్డి, ఆలేటి సిద్ధిరాములు, రవీందర్‌రెడ్డి, జమాల్‌షరీఫ్, బిక్షపతి, సునీల్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, జక్కుల వేణుమాధవ్ పాల్గొన్నారు.

'కార్మిక వ్యతిరేక బీజేపీని ఓడించండి'



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్‌వీ రమ తదితరులు

జనగామ రూరల్: కార్మిక వ్యతిరేక, మతోన్మాద విధానాలు అవలంబిస్తున్న బీజేపీని ఓడించి కార్మిక పక్షపాతి అయిన సీపీఎం అభ్యర్థి జహంగీర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్‌వీ రమణ అన్నారు. గురువారం బీజేపీ విధానాలపై పుస్తకాన్ని రమణ ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యం చేసి దేశ సంపదను పెట్టుబడిదారులకు దోచి పెడుతున్నారని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ప్రజాగొంతుక అయిన సీపీఎం అభ్యరిని గెలిపించాలని కోరారు.

పట్టణంలో ఇంటింటి ప్రచారం..

సీపీఎం అభ్యర్థి గెలుపు కోరుతూ పట్టణంలోని నాగులకుంటలో పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నాయకులు గోపి, వెంకటమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్యను గెలిపించాలి


జఫర్‌గఢ్: నినాదాలు చేస్తున్న నాయకులు

జఫర్‌గఢ్: కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని మండలంలోని ఆయా గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అన్నెబోయిన బిక్షపతి, అన్నం బ్రహ్మరెడ్డి, కుల్లా మోహన్‌రావు, ఎంపీటీసీలు జ్యోతి రజిత యాకయ్య, ఇల్లందుల స్రవంతి మొగిళి, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎడ్ల వెంకటస్వామి, సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం

చిల్పూరు: మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేపట్టారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు పాశం శిరీషసురేష్, ఎన్నకూస కుమార్, ఎడవెల్లి మల్లారెడ్డి, పోలేపల్లి రంజిత్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెన్నం రవీందర్‌రెడ్డి, కొంగరి రవి, యశ్వంతరెడ్డి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు కాదు.. అన్నీ అబద్ధాలే..


మాట్లాడుతున్న బూర నర్సయ్య గౌడ్

నర్మెట / తరిగొప్పుల: ఆరుగ్యారంటీలు కాదు అన్నీ అబద్ధాలే...మోసపూరిత వాగ్దానాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని భువనగిరి పార్లమెంట్ నియోజక వర్గ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నర్మెట, తరిగొప్పుల మండలకేంద్రాల్లో గురువారం సాయంత్రం కార్నర్ మీటింగ్‌ల్లో పాల్గొన్న ఆయన కాంగ్రెస్ వైఖరిని దుయ్యబట్టారు. గత దశాబ్ద కాలంగా మోదీ ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేయడమేకాకుండా యుద్ధ సమయంలో విదేశాలలో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా స్వదేశానికి చేర్చడమే కాకుండా భారత్‌ను అగ్రదేశాల సరసన నిలిపిన గొప్ప నాయకుడు మోదీ అని అన్నారు. రైతులకు రూ. 18 లక్షల కోట్ల ఎరువుల సబ్సిడీ, స్వచ్ఛభారత్, జీపీలకు 90 శాతం నిధులు, ఉపాధిహామీ, ఉచిత బియ్యం అందించిన ఘనత బీజేపీదేనని అన్నారు. 370 ఆర్టికల్, త్రిపుల్ తలాక్ రద్దుతో పాటు ఐదు శతాబ్దాల రామమందిర నిర్మాణాన్ని పూర్తిచేసిన ఘనత మోదీనేనని అన్నారు. ఓటమి భయంతో రిజర్వేషన్ల రద్దు చేస్తారంటూ కాంగ్రెస్ దుష్ప్రచారాలు చేస్తోందని విద్యావంతులు మేధావులు గమనించాలని అన్నారు. గెలిచిన వెంటనే రుణమాఫీ, మహిళలకు నెలకు రూ.2500లు , నిరుద్యోగ భృతి, రైతు బంధు వాగ్దానాలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. ఎన్నికల్లో కమలం పువ్వుగుర్తుకు ఓటేసి బీజేపీని గెలిపించి మూడోసారి మోదీని ప్రధాన మంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, మండల శాఖ అధ్యక్షుడు ధరావత్ రాజు, మాజీ ఎంపీ చాడా సురేష్‌రెడ్డి, నియోజక వర్గ కన్వీనర్ బల్లా శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు కొంతం శ్రీనివాస్, శివరాజ్ యాదవ్, జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరుల పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ హయాంలోనే ఆలయాల పునరుద్ధరణ

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు


ఎర్రబెల్లిని కలిసిన యాదవ సంఘం నాయకులు

దేవరుప్పుల : బీఆర్‌ఎస్ ప్రభుత్వం హయాంలోనే పురాతన ఆలయాల పునరుద్ధరణ జరిగిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఈనెల 5న కడవెండిలో తలపెట్టిన గంగాదేవి, కాటమరాజు కల్యాణ మహోత్సవానికి హాజరు కావాలని యాదవ సంఘం బాధ్యులు ఆయనను గురువారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్‌రావు మాట్లాడుతూ ఆరాధ్య దైవాలను కొలవడం వల్ల ఆధ్యాత్మికత చింతన పెరిగి గ్రామాలు సుభిక్షంగా ఉంటాయని, కేసీఆర్ సహకారంతో పాలకుర్తి, వల్మిడి, వానకొండయ్య గుట్టల అభివృద్ధికి పాటుపడినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పెద్దగొల్ల సుడిగెల యాదయ్య, సారిగొల్ల తోటకూరి మల్లయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, బీఆర్‌ఎస్ నాయకులు సుడిగెల హనుమంతు, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, ఎండీ.మజార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కొడకండ్ల: మండలంలోని రేగుల గ్రామానికి చెందిన ఇట్టే లింగారెడ్డి భార్య సుభాషిని అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఉపాధ్యాయులతో పూర్వవిద్యార్థులు

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాల గ్రామంలోని జెడ్పీఎస్ఎస్ 2003–04 పదో తరగతి పూర్వ విద్యార్థులు బీవైజే గార్డెన్‌లో ఆత్మీయ సమ్మేళనం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తం, భిక్షపతి, నర్సయ్య, ఫణి, రామకృష్ణారెడ్డి, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, పద్మజ, రాజారామ్, రమాదేవి, పూర్వ విద్యార్థులు రంజిత్‌కుమార్, రాజు, క్రాంతికుమార్, భరత్‌కుమార్, రమేష్, వేణుగోపాల్, రాజు, మహేందర్, జగన్, రాజేష్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయండి

దేవరుప్పుల: వరంగల్ పార్లమెంట్ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం నేడు(శుక్రవారం) పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తలపెట్టిన ఎన్నికల ప్రచారాన్ని కాంగ్రెస్ శ్రేణులు విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఒక ప్రకటనలో కోరారు. ఉదయం 6:00 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రామచంద్రాపురం గ్రామస్తులతో కలిసి కోలుకొండలో, మధ్యాహ్నం 3:00 నుంచి సాయంత్రం 6:00 వరకు నల్లకుంట ప్రజలతో కలిసి పెద్దమడూరులో, సాయంత్రం 6:30 నుంచి రాత్రి 7:30 వరకు బంజర,ధారావత్‌తండాలు కలిపి సింగరాజుపల్లిలో , రాత్రి 8:00 నుంచి 9:30 గంటల వరకు రామరాజుపల్లి కలిపి నీర్మాలలో జరిగే ఎన్నికల ప్రచారానిక అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

దేవరుప్పుల: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు కలకుంట్ల యాదగిరి మృతి చెందాడు. కాగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పీఏసీఎస్ డైరెక్టర్ పెద్ది కృష్ణమూర్తి బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన రిటైర్డ్ హోంగార్డు భువనగిరి మల్లయ్య రోడ్డు ప్రమాదానికి గురికాగా పరామర్శించి ఆర్థిక సాయం చేశారు. రెడ్డి రాజుల రమేష్, నరసయ్య, అశోక్, ఎల్లయ్య, రమేష్ ఉన్నారు.

పల్లగుట్టలో..

చిల్పూరు: మండలంలోని పల్లగుట్ట గ్రామానికి చెందిన శివరాత్రి రాజు గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చిల్పూరు ఆలయ శాశ్వత అభివృద్ధి దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు బాధిత కుటుంబానికి రూ. 5వేలు సాయంగా పంపగా పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్రనాగరాజు, రత్నాకర్‌రెడ్డి అందజేశారు. ఆయన వెంట వేల్పుల గట్టయ్య, జీడి ఆనందం, మర్రి దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.